# విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య
www.suryaa.news



ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
28-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 178

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





## హీరో విజయ్‌కి భారీ షాక్... విడాకులకు దరఖాస్తు చేసిన భార్య సంగీత

- నటుడు విజయ్‌కి విడాకుల నోటీసులు జారీ చేసిన ఫ్యామిలీ కోర్టు
- భర్తపై నమ్మకద్రోహం ఆరోపణలతో పిటిషన్ దాఖలు చేసిన సంగీత
- ఏప్రిల్ 20న కోర్టుకు హాజరు కావాలని విజయ్‌కి ఆదేశం
- మరో నటితో విజయ్‌కి సంబంధం ఉందంటూ సంగీత ఆరోపణ

2లో





దిల్లీ మద్యం కేసులో సంచలన తీర్పు

# కేజ్రీవాల్, కవితకు విముక్తి

- ఆప్ అగ్రనేతలకు రౌజ్ అవెన్యూ కోర్టు భారీ ఊరట
- సీబీఐ అభియోగాలు నిరాధారమంటూ కొట్టివేత
- మనీశ్ సిసోదియా సహా మరో ఇరవై మందికి విముక్తి
- లోపభూయిష్ట దర్యాప్తుపై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు
- హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసిన దర్యాప్తు సంస్థ
- తీర్పు అనంతరం భావోద్వేగానికి గురైన కేజ్రీవాల్

దేశవ్యాప్తంగా సంచలనం రేపిన దిల్లీ మద్యం విధాన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పలువురు అగ్ర రాజకీయ నేతలపై నమోదైన అభియోగాలను విచారణ కోర్టు కొట్టివేస్తూ వారికి భారీ ఊరట కల్పించింది. దర్యాప్తు లోపాలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన న్యాయస్థానం, సమర్పించిన ఆధారాలు న్యాయపరంగా నిలవలేదని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో జాతీయ రాజకీయాల్లో కొత్త చర్చలకు తెరలేచింది. తదుపరి న్యాయపోరాటం ఏ దిశగా సాగుతుందన్నది ఆసక్తిగా మారింది.

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** న్యాయవ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత అన్నారు. తను నిందితురాలిగా ఉన్న దిల్లీ మద్యం కేసును కోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. నేను కడిగిన ముత్యంలా బయటికి వస్తానని తెలంగాణ ప్రజలకు మొదట్నుంచి చెబుతున్నాను. అలాగే వచ్చాను. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఎన్నోసార్లు చెప్పాను. అదే నిజమైంది. దీంతో నేను, నా కుటుంబం కొన్ని నెలలపాటు క్షోభ అనుభవించాం. విపక్షాలను వేధించేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారు. కోర్టు తీర్పు రాకుండానే నాపై


2లో



## ఆమ్ ఆద్మీని దెబ్బతీసే కుట్ర

- ఢిల్లీలో మళ్లీ ఎన్నికలు జరపాలి
- మీడియాతో అరవింద్ కేజ్రీవాల్

మిగతా 2లో



## కూకట్‌పల్లిలో గజం రూ.2.65 లక్షలు

హౌజింగ్ బోర్డు కాలనీలో వేలం వెర్రి

2లో



## అమెరికా వీసా పాలసీల్లో గందరగోళం

- 45శాతం తగ్గిన విద్యార్థుల సంఖ్య
- ఇండియన్ మేనేజ్‌మెంట్ కోరసులకు పెరిగిన డిమాండ్

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య:** ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లాలనేది ఒకప్పుడు ఎంతోమంది భారతీయ విద్యార్థుల కల. కానీ.. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. అమెరికాలో వీసాలపై నెలకొన్న అనిశ్చితి, ట్రంప్ పరిపాలనలో తీసుకుంటున్న నిర్ణయాలు అమెరికాకు




## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా..నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

- పాలమూరులో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం
- రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందనన కెటిఆర్

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని

2లో




## తమిళనాట ఒకే విడతలో ఎన్నికలు


- పరిశీలనలో ఉందన్న ఎననికల సంఘం ఛైర్మన్

**చెన్నై, ప్రభాత సూర్య** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో నిర్వహించాలని పలు పార్టీలు సూచించినట్టు

## బిఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు అబద్ధం

2లో

- జీఐ ఆన్ వీల్స్.. టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం
- బస్సులపై జీఐ వారసత్వ ప్రదర్శన
- జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులు
- జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్ , మంత్రి పొన్నం




**హైదరాబాద్, ప్రభాత సూర్య:** దేశంలోనే తొలిసారిగా 'జీఐ ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ వద్ద తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , టీజీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పాల్గొన్నారు.సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, జీఐ గుర్తింపు పొందిన కళారూపాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం,

## అఫ్గాన్‌పై వైమానిక దాడులు ప్రారంభం



- బహిరంగ యుద్ధం మొదలు పెట్టామన్న ఖవాజా
- మధ్యవర్తిత్వానికి సిద్ధమని ప్రకటించిన ఇరాన్

**ఇస్లామాబాద్, ప్రభాత సూర్య :** పాకిస్థాన్– అఫ్ఘానిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. సరిహద్దుల్లో ఇరుదేశాల మధ్య భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పాక్ కీలక ప్రకటన చేసింది. అఫ్గాన్ పై బహిరంగ యుద్ధం ప్రారంభించినట్లు తెలిపింది.



## ఇక కోర్ అర్బన్ చట్టం

- జీహెచ్ఎంసీ చట్టం స్థానంలో తయారు చేయాలని అధికారులకు ఆదేశం
- అన్నింటికీ ఆ చట్టమే ఆధారంగా ఉండాలని సూచన.. కోర్ ఏరియాలో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యమివ్వాలి
- ఓఆర్ఆర్ లోపల రోడ్లలన్నింటినీ పురపాలక శాఖ పరిధిలోకి తేవాలి
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు

హైదరాబాద్: ఔటర్ రింగురోడ్డు పరిధిలోని (కోర్ అర్బన్) మూడు మున్సిపల్ కార్పొరేషన్లకు వర్తించేలా గ్రేటర్ హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ) చట్టం స్థానంలో కోర్ అర్బన్ చట్టాన్ని తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

2లో

# కేజ్రీవాల్, కవితకు విముక్తి

కొందరు అనుచితంగా మాట్లాడారు. కష్ట సమయంలో అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాను అని కవిత అన్నారు. కోర్టు తీర్పు వెలువడిన అనంతరం 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో ఆమె పోస్ట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చీట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్. అరవింద్ కేజ్రీవాల్, సిసోడియాతో పాటు కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది. లిక్కర్ కేసులో ఐదు నెలల పాటు కవిత జైల్లో ఉన్నారు. లిక్కర్ కేసులో కోర్టు తీర్పుపై కవిత స్పందించారు. కవిత మాట్లాడుతూ.. నిజం గెలిచింది.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు



నుంచి కడిగిన ముత్యంలా బయటకు వచ్చా.. నా తల్లిదండ్రులు, అత్తామామలు మాకు అండగా నిలిచారు.. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని టా÷-గ్గ÷ట్ చేయడానికే ఈ కేసు పెట్టారు.. నన్ను మూడేళ్ల పాటు నానా మాటలు అన్నారు.. సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశారు.. రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని నిరూపితమైంది.. నాకు అండగా నిలిచిన వారిని మరిచిపోను అంటూ కవిత భావోద్వేగానికి గురైంది.

పేర్కొంది. ఒక సాక్షి వాంగ్మూలంలో పేరు ప్రస్తావన వచ్చిన ఆధారంగా అప్పటి ముఖ్యమంత్రిపై కేసు నమోదు చేయడం సముచితం కాదని వ్యాఖ్యానించింది. ఢిల్లీ ప్రభుత్వం రెండు వేల ఇరవై ఒకటిలో అమలు చేసిన మద్యం విధానం రూపకల్పనలో కుట్ర లేదా అవినీతి జరిగినట్లు నిరూపించే తగిన సాక్ష్యాలు లేవని కోర్టు పేర్కొంది. విధానం చట్టబద్ధమైన చర్చలు, పరిపాలనా ప్రక్రియలతోనే రూపొందించబడిందని స్పష్టం చేసింది. కొందరికి అనుకూలంగా విధాన మార్పులు చేశారన్న ఆరోపణలు దర్యాప్తు స్థాయిలోనే నిలిచిపోయాయని తెలిపింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలతో విచారణ సాగించిన అమలు సంస్థ కేసుపై కూడా ప్రభావం ఉండొచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే తమ దర్యాప్తు స్వతంత్రమని, నగదు అక్రమ చలామణి నిరోధక చట్టం కింద తగిన ఆధారాలు సేకరించామని అధికారులు చెబుతున్నారు. ఈ అంశంపై గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను న్యాయవర్గాలు ప్రస్తావిస్తున్నాయి.

## బిఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు అబద్ధం

(మొదటి పేజీ తరువాయి)

వాటిని ప్రాచుర్యంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. తెలంగాణ యువ రాష్ట్రంగా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేసుకోవడం అవసరమని తెలిపారు. సంస్కృతి సమాజానికి ఆత్మస్వరూపమని, సాంస్కృతిక అవగాహన లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు యువతలో సంప్రదాయ కళలపై ఆసక్తిని పెంచుతాయని, కళాకారులకు గౌరవాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం గవర్నర్ గారి దూరదృష్టి ఫలితమని తెలిపారు. జీఐ ఉత్పత్తుల ప్రాచుర్యం, మార్కెటింగ్ మరియు విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని చెప్పారు. టీజీఎస్ఆర్టీసీ ద్వారా ఈ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో అమలు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పోచంపల్లి ఇక్కత్ వరంగల్ , వరంగల్ తివాచీలు (కార్పెట్లు), కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ, నారాయణపేట్ చీరలు, చెరియల్ స్క్రోల్ పెయింటింగ్స్, నిర్మల్ పెయింటింగ్స్ వంటి తెలంగాణకు చెందిన ఆరు ప్రముఖ జీఐ హస్తకళలను బస్సులపై ప్రత్యేకంగా ప్రతిష్టించారు. ఈ కళారూపాలు తెలంగాణ కళాకారుల నైపుణ్యానికి ప్రతీకలుగా నిలుస్తూ, ప్రజా రవాణా ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం పొందనున్నాయి. ప్రజా రవాణా వ్యవస్థను సృజనాత్మక వేదికగా మలచి, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలకు చేరవేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా చేపట్టటం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ నాగి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ఈ కార్యక్రమం గవర్నర్ గారి ఆలోచనల ఫలితమని తెలిపారు. బస్సులపై జీఐ కళారూపాలను ప్రదర్శించడం ద్వారా సంస్కృతిని ప్రజలకు చేరువ చేయడంతో పాటు కళాకారులకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యమని చెప్పారు.

## ఆమ్ ఆద్మీని దెబ్బతీసే కుట్ర

**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య :**ఆమ్ ఆద్మీ పార్టీని నాశనం చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్‌షా కుట్ర పన్నారని, ఇప్పుడు దేశానికి వారు క్షమాపణ చెప్పాలని ఆప్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీవాల్ సహా 23 మంది నిందితులకు ప్రత్యేక కోర్టు విముక్తి కల్పించిన అనంతరం ఆయన తొలిసారి మీడియా ముందుకు వచ్చారు. ఢిల్లీలో మళ్లీ ఎన్నికల జరపాలని మోదీకి సవాలు విసిరారు.'ఏళ్ల తరబడి నేను నిజాయితీని కూడబెట్టుకున్నాను, డబ్బులు కాదు. అవినీతి, అవకతవకలకు పాల్పడలేదు. సీఐబీ, ఈడీ నాపై దాడి చేశాయి. ప్రాథమిక ఆధారాలు లేకుండా అరెస్టు చేశారు. ఇవాళ కోర్టు 600 పేజీల తీర్పులో ఈ కేసులో చిన్న సాక్ష్యం కూడా లేదని తేల్చిచెప్పింది. ఆమ్ ఆద్మీ పార్టీని అంతం చేయడానికి ఇద్దరు వ్యక్తులు... మోదీ, అమిత్‌షా కుట్ర పన్నారు. ఇవాళ ఆ ఇద్దరూ దేశానికి క్షమాపణలు చెప్పాలి' అని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీకి మళ్లీ ఎన్నికలు జరిపాలని, ఇందుకు మోదీ సిద్ధమేనా అని కేజ్రీవాల్ సవాలు విసిరారు. ఎన్నికల్లో 10 సీట్లకు మించి వాళ్లు గెలిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. కోర్టు తీర్పు అనంతరం కేజ్రీవాల్ సహా పార్టీ నేతలు రోడ్‌షో నిర్వహించారు.

## కూకట్‌పల్లిలో గజం రూ.2.65 లక్షలు

హైదరాబాద్: హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించిన హౌసింగ్ బోర్డు వేలం మరోసారి రికార్డు సృష్టించింది. ఈ వేలంలో గజం భూమి ధర రూ.2.65 లక్షలకు చేరుకోవడం రియల్ ఎస్టేట్ రంగంలో సంచలనంగా మారింది. భారీ సంఖ్యలో బిడ్డర్లు పాల్గొనడంతో ప్లాట్లు, ప్లాట్లకు ఊహించని స్థాయిలో ధరలు నమోదయ్యాయి. ఈ వేలం ద్వారా మొత్తం రూ.24.26 కోట్ల ఆదాయం హౌసింగ్ బోర్డుకు లభించింది. ఇది నగరంలో రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు ఉన్న భారీ డిమాండ్‌ను స్పష్టంగా తెలియజేస్తోంది. కేపీహెచ్‌బీ కాలనీలో నిర్వహించిన ఈ వేలంలో ఓపెన్ ప్లాట్లకు భారీ పోటీ నెలకొంది. కనీస అప్‌సెట్ ధర గజానికి రూ.1.30 లక్షలుగా నిర్ణయించగా, బిడ్డర్ల మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో గజం ధర రూ.2.65 లక్షలకు చేరింది. ఇది ఆ ప్రాంతంలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక ధరగా అధికారులు పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో కేపీహెచ్‌బీ కాలనీకి ఉన్న ప్రాధాన్యం, అభివృద్ధి చెందిన మౌలిక వసతులు, మెట్రో, రహదారి సౌకర్యాలు ఈ ధరలు పెరగడానికి ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు. ఈ వేలంలో మొత్తం 40 మంది బిడ్డర్లు పాల్గొన్నారు. ప్రతి ప్లాట్, పఎ÷-లాట్ కోసం తీవ్రమైన పోటీ జరిగింది. ముఖ్యంగా ఫేజ్?1, ఫేజ్?2లోని ధర్మారెడ్డి కాలనీలో ఉన్న 4 ఓపెన్ ప్లాట్లకు భారీ డిమాండ్ పలికింది. ప్లాట్ల సంఖ్య పరిమితంగా ఉండటంతో బిడ్డర్లు అధిక ధరలకు కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చారు. ఇది ఆ ప్రాంతంలో పెట్టుబడులకు ఉన్న ఆకర్షణను సూచిస్తోంది. ఫేజ్15లోని సంపూర్ణం అపార్ట్‌మెంట్‌లో ఉన్న 8 ఎ÷-లాట్లను కూడా ఈ వేలంలో విక్రయించారు. 1400 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన ఎ÷-లాట్ గరిష్టంగా రూ.1.10 కోట్లకు అమ్ముడుపోయింది. ఈ ఎ÷-లాట్లకు అప్‌సెట్ ధర రూ.90 లక్షలుగా నిర్ణయించగా, బిడ్డర్ల పోటీ కారణంగా ధరలు గణనీయంగా పెరిగాయి. అన్ని ప్లాట్ల అప్‌సెట్ ధర కంటే ఎక్కువ ధరలకు విక్రయించటం విశేషం. ఈ వేలం ద్వారా హౌసింగ్ బోర్డుకు మొత్తం రూ.24.26 కోట్ల ఆదాయం వచ్చింది. ఇది తెలంగాణ ప్రభుత్వానికి పెద్ద ఆదాయ వనరుగా నిలిచింది. రియల్ ఎస్టేట్ రంగంలో కేపీహెచ్‌బీ కాలనీకి ఉన్న డిమాండ్‌ను ఈ వేలం మరోసారి నిరూపించింది. హైదరాబాద్‌లో భూమి, ఎ÷-లాట్ల ధరలు నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు ఈ ప్రాంతంపై ప్రత్యేక ఆసక్తి చూపుతున్నారు. కేపీహెచ్‌బీ కాలనీ హైదరాబాద్‌లో అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో ఒకటి. మెట్రో రైలు, ప్రధాన రహదారులు, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, షాపింగ్ మాల్స్ వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో ఈ ప్రాంతానికి భారీ డిమాండ్ ఉంది. ఇలాంటి వేలం పాటలు భవిష్యత్తులో కూడా కొనసాగితే, భూమి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.

## అమెరికా వీసా పాలసీల్లో గందరగోళం

వెళ్లి చదువుకోవాలనే భారతీయ విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లాయి. గ్రాడ్యుయేషన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన శ్వేతపత్రంలోని అంశాలు ఈ విషయాన్ని స్పష్టం చేశాయి. అమెరికా యూనివర్సిటీల్లో చదువుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్య ఆగస్ట్ 2025 నాటికి 45 శాతం తగ్గిందని శ్వేతపత్రంలో స్పష్టం చేసింది. అయితే.. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. ఇండియన్ గ్రాడ్యుయేషన్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్స్‌కు దరఖాస్తుల సంఖ్య అంతర్జాతీయంగా 25 శాతం పెరగడం విశేషం. వీసా పాలసీల్లో నెలకొన్న సమస్యలు, గందరగోళం కారణంగా.. ఉత్తర అమెరికా స్టడీ కారిడార్ ఆధిపత్యం దారుణంగా పడిపోయింది.

# హీరో విజయ్‌కి భారీ షాక్... విడాకులకు దరఖాస్తు చేసిన భార్య సంగీత

చెన్న, (క్రైమ్ మిర్రర్): తమిళ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్ వ్యక్తిగత జీవితం చర్చనీయాంశంగా మారింది. ఆయన భార్య సంగీత సంచలన ఆరోపణలు చేశారు. ఐదేళ్ల కిందటే తాము మానసికంగా విడిపోయామని విజయ్ భార్య సంగీత అన్నారు. విజయ్‌కి ఓ నటితో వివాహేతర సంబంధం ఉందని ఆరోపించారు. ఆ నటితో విదేశాలకు, పార్టీలకు విజయ్ వెళ్తారని చెప్పుకొచ్చారు. విజయ్ తనను వేధింపులకు గురి చేస్తున్నారని.. ఇది ఇలాగే కొనసాగితే ఆ నటి పేరు బయటపెడతానంటూ సంగీత హెచ్చరించారు. వివాహేతర సంబంధం ఓ ద్రోహమని సంగీత ఫైర్ అయ్యారు. విజయ్ వివాహేతర సంబంధం గురించి 2021లో తెలిసిందని అన్నారు. ఆ నటితో సంబంధం తెంచుకుంటానని విజయ్ తనతో చెప్పారని ప్రస్తావించారు. మాట తప్పి ఆ సంబంధాన్ని కొనసాగిస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పదేపదే తమ మధ్య విభేదాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఆ నటికి మద్దతుగా విజయ్ మాట్లాడుతూ వచ్చారని.. ఆయన నిర్లక్ష్యం కారణంగా



తాను ఒంటరినయ్యానని సంగీత పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన భార్య సంగీత చెంగల్‌పట్టు కుటుంబ న్యాయస్థానంలో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారం తమిళనాడు రాజకీయ, సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివాహ జీవితం సజావుగా కొనసాగడం లేదని, వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. న్యాయస్థానం ఈ పిటిషన్‌ను స్వీకరించగా.. ఏప్రిల్ 20వ తేదీన కోర్టుకు హాజరుకావాలని విజయ్‌కు నోటీసులు జారీ చేసింది.విజయ్, సంగీత వివాహం 1999లో జరిగింది. సంగీత లండన్‌కు చెందిన తమిళ కుటుంబానికి చెందినవారు. విజయ్ నటుడిగా ఎదుగుతున్న సమయంలో ఆయన అభిమానిగా సంగీత పరిచయం అయ్యారు. ఆ పరిచయం ప్రేమగా మారింది. కుటుంబ సభ్యుల సమ్మతితో వీరిద్దరూ పెళ్లి చేసుకున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, వివాహమైన కొంతకాలం తర్వాతే ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు ప్రారంభమైనట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా వీరిద్దరూ వేర్వేరుగా జీవిస్తున్నారని సినీవర్గాల్లో ప్రచారం ఉంది. ప్రత్యేకంగా విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత వ్యక్తిగత జీవితంలో మార్పులు వచ్చాయని కొందరు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య విభేదాలు మరింత పెరిగినట్లు తెలుస్తోంది. ఇప్పుడు సంగీత విడాకులు కోరుతూ పిటిషన్ వేయడంతో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. విజయ్, త్రిషకు మధ్య సంబంధం ఉందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల తమిళనాడుకు చెందిన కొందరు రాజకీయ నేతలు సైతం ఇవే కామెంట్స్ చేశారు. విజయ్ త్రిష ఇంటిని విడిచి ప్రజల్లోకి రావాలంటూ బీజేపీ నాయకుడు నయినర్ నాగేంద్రన్ కామెంట్ చేశారు.

## అఫ్గాన్‌పై వైమానిక దాడులు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. 'మా సహనం నశించింది. ఇప్పుడు మాకు.. మీకు మధ్య బహిరంగ యుద్ధమే' అని అఎ÷-గానిస్థాన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. గురువారం రాత్రి అఫ్గాన్ దాడులకు బదులుగా పాక్ వైమానిక దాడులు ప్రారంభించింది. దీనికి 'ఆపరేషన్ గజబ్ లిల్ హక్'గా పేర్కొంది. కాబుల్‌లో మూడుసార్లు పేలుడు శబ్దాలు వినిపించాయని తాలిబన్ అధికారులు పేర్కొన్నారు. కాబుల్, కాందహార్, పక్తియా ప్రావిన్స్‌లలో వైమానిక దాడులు జరిగాయని అఫ్గాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబీహుల్లా తెలిపారు. అయితే, ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని వెల్లడించారు. పాక్‌పై చేపట్టిన దాడుల్లో 55 మంది ఆ దేశ సైనికులు చనిపోయారని అఫ్గాన్ ప్రకటించింది. అయితే, ఇస్లామాబాద్ దీన్ని తోసిపుచ్చింది. ఘర్షణల్లో ఇద్దరు పాక్ సైనికులు మరణించారని, మరో ముగ్గురు గాయపడ్డారని పేర్కొంది. ఇస్లామాబాద్ సైనికుల నిర్బంధంపై అఫ్గాన్ చేసిన ప్రకటనను పాక్ ప్రభుత్వ ప్రతినిధి మోషరఫ్ అలీ జైదీ ఖండించారు. అఫ్గాన్ సైనికులే 133 మంది మరణించారని.. 200 మందికి పైగా గాయపడ్డారన్నారు. తొమ్మిది మంది సైనికులను నిర్బంధించినట్లు తెలిపారు. ఇటీవల తమపై జరిగిన వైమానిక దాడులకు ప్రతీకారంగా పాక్‌పై అఫ్గాన్ విరుచుకుపడింది. ఇది ఇరుదేశాల మధ్య తాజా ఉద్రిక్తతలకు దారితీసింది. కాబుల్, పక్తియా, కాందహార్‌లోని పలు నగరాలపై వైమానిక దాడులు చేపట్టింది. రెండు దేశాల సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో 'సూసైడ్ స్క్వాడ్' అంటూ అఫ్గాన్ మీడియా విడుదల చేసిన చిత్రం ఆందోళన కలిగిస్తోంది. బఖ్తర్ న్యూస్ ఏజెన్సీ ఈ చిత్రాన్ని షేర్ చేసింది. వారంతా సూసైడ్ బాంబర్ల బెటాలియన్ అని భద్రతా వర్గాలను ఉటంకిస్తూ పేర్కొంది. వారంతా పేలుడు పదార్థాలు అమర్చిన దుస్తులు, కారు బాంబులతో ప్రధాన ప్రాంతాలను టార్గెట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించింది.

## తమిళనాట ఒకే విడతలో ఎన్నికలు

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. వారి విజ్ఞప్తులను వివిధ కోణాల నుంచి పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పుడే దీనిపై ఒక స్పష్టత ఇస్తామని అన్నారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై జ్ఞానేశ్ కుమార్ శుక్రవారంనాడు సమీక్ష జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్రంలో జరిపిన ఎస్ఐఆర్ పక్రియ దేశానికే ఒక మోడల్‌గా నిలిచిందని, విజయవంతంగా ఈ పక్రియ పూర్తయిందని చెప్పారు. ఎస్ఐఆర్‌తో పెద్ద ఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగించనున్నట్టు కొన్ని రాజకీయల పార్టీలు విమర్శించినప్పటికీ, ఓటర్ల జాబితా ప్రక్షాళన విషయంలో ఈసీ అధికారులు ఎంతో ప్రొఫెషనలిజం కనబరిచారని ప్రశంసించారు. ఇటీవల కాలంలో ఏమాత్రం పొరపాట్లకు తావీయకుండా బీహార్ ఎన్నికలు జరిగాయని, అంతకు మించి మరింత మెరుగ్గా తమిళనాడులో ఎన్నికలు నిర్వహిస్తామని, సరికొత్త రికార్డు సృష్టిస్తామని తెలిపారు. ఓట్ల లెక్కింపు పక్రియ పూర్తయిన ఏడు రోజుల వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో నమోదైన ఓట్లతో వీవీపాట్ల స్లిప్పులను వెర్గి÷ చేసుకోవడానికి అభ్యర్థులను అనుమతిస్తామని సీఈసీ తెలిపారు. అయితే ఇందుకు కొంత మొత్తం చెల్లించాలని అన్నారు. ఈవీఎం రౌండ్లకు ముందు పోస్టల్ బ్యాలెట్లను రెండు రౌండ్లు కౌంటింగ్ జరుపుతామని చెప్పారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా.. నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని విమర్శించారు.

# ఇక కోర్ అర్బన్ చట్టం

అనుమ తులు, రుసుములు, అభివృద్ధి పనుల నిర్వహణ, ఇతర వ్యవహారాలన్నింటికీ ఆ చట్టమే ఆధారంగా ఉండాలని సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 99 రోజుల కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలో చేపట్టే పనులు తొలుత చేపడతామని సీఎం తెలిపారు. పురపాలక, పట్టణాభివృద్ధిశాఖపై రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి శు క్రవారం సమీక్ష నిర్వహించారు. కోర్ అర్బన్ ఏరి యాలో పారిశుధ్యానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పలు ప్రాంతాల్లో చెత్త ఎక్కడ వేయాలో తెలి యక ప్రజలు ఖాళీ ప్రదేశాల్లో వేస్తున్నారని, ముందుగా చెత్త వేయాల్సిన ప్రాంతాలను గుర్తించి అక్కడ బోర్డులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేసే వారిపై చర్యలు తీసుకోవాలని సీఎం పేర్కొన్నారు. కోర్ అర్బన్ ఏరియాలో రోడ్ల నిర్మాణ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీఎం తెలిపారు. రోడ్డు నిర్మించిన తర్వాత దాని జీవిత కాలం ఎంతనేది నిర్ణయించి, ఆ లోపు దానిని తొలగించినా అక్కడ మళ్లీ రోడ్డు వేసినా అందుకు బాధ్యులు ఎవరో తేల్చాలని సీఎం ఆదేశించారు. కోర్ అర్బన్ ఏరియాలో ప్రతి వీధి దీపం వెలుగుతుందో లేదో డ్యాష్ బోర్డులో కనిపించాలని సీఎం అన్నారు.

# మెకానికల్ బాజా సే ఇండియా 2026 డైనమిక్ పోటీల నిర్వహణ



**ప్రభత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి 27 :** మెదక్ జిల్లా నర్సాపూర్ పరిధిలోని బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ), నర్సాపూర్‌లో మెకానికల్ బాజా సే ఇండియా 2026 రెండొవ రోజు వివిధ విభాగాల్లో బగ్గీల శక్తి సామర్ధత పోటీ పరీక్షలు నిర్వహించటం జరిగిందని ఎం బాజా సే ఇండియా కన్వీనర్ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళికృష్ణ, ప్రొఫెసర్ అఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ బివి రాజు ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నర్సాపూర్ కాలేజ్ వారు తెలియజేశారు.రెండో రోజు ఉత్సాహభరిత వాతావరణంలో విద్యార్ధులు తమ ఇంజనీరింగ్ నైపుణ్యాలను యాక్సిలెరోటిన్, స్లెడ్ పుల్, మానెటవేరాబిలిటీ, సస్పెన్షన్ మరియు ట్రాక్షన్ వంటి కీలక పరీక్షల్లో బగ్గీల జట్లు తమ సామర్థ్యాన్ని ప్రదర్శించాయి. యం బాజా 2026 సహ-కన్వీనర్ లలితా పాత్ర మాట్లాడుతూ విద్యార్థి జట్లు ఒకే రోజు టెక్నికల్ ఇన్‌స్పెక్షన్లు, కాస్ట్, వాలిడేషన్, సస్టైనబిలిటీ, ఇన్నోవేషన్ వంటి స్టాటిక్ ఈవెంట్లను సమర్థంగా నిర్వహించడంతో పాటు స్లెడ్ పుల్, మానెటవేరాబిలిటీ, సస్పెన్షన్ ఉ ట్రాక్షన్ వంటి డైనమిక్ పరీక్షలను సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించామని చెప్పారు. టెక్నికల్ ఇన్‌స్పెక్షన్ లో భాగంగా భద్రతా తనిఖీల కోసం జట్లు తమ వాహనాలను నిర్దేశిత నియమాల ప్రకారం పరిశీలించిన అనంతరం సాయంత్రం వరకు 36 జట్లు టెక్నికల్ ఇన్‌స్పెక్షన్‌ను విజయవంతంగా పూర్తి చేశాయి.బ్రేక్ టెస్ట్ టెక్నికల్ ఇన్‌స్పెక్షన్ పూర్తి చేసిన జట్లు బ్రేక్ టెస్ట్‌కు అర్హత సాధించాయి. 100 అడుగుల దూరంలో 40 కిమీ/గం వేగంతో వాహనం నడిపి, ఫినిష్ లైన్ వద్ద నాలుగు చక్రాలనూ లాక్ చేయడం ఈ పరీక్షలో ముఖ్య ప్రమాణం. రెండో రోజు ముగిసే సమయానికి 17 జట్లు బ్రేక్ టెస్ట్‌ను విజయవంతంగా పూర్తి చేసి తదుపరి డైనమిక్ ఈవెంట్ల లోనికి ప్రవేశించాయి. భద్రతా తనిఖీలు పూర్తి చేసిన జట్లు స్లెడ్ పుల్, యాక్సిలరేషన్, యుక్తి, సస్పెన్షన్ మరియు ట్రాక్షన్ వంటి డైనమిక్ ఈవెంట్లలో పాల్గొన్నాయి.ఈ కార్యక్రమాల్లో బివి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, శ్రీ బాలాజ్ సుబ్రమణ్యం, చెర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సైబర్ మోసాలపై సమగ్ర అవగాహన సదస్సు

**మాడుగులపల్లి మండలం , ప్రభాత సూర్య (ఫిబ్రవరి 27:)ప్రతీనిది :** మాడుగులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ (మనీ వైస్) మరియు డాన్ ఫౌండేషన్ సంయుక్తంగా ఆర్థిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ప్రజల్లో ఆర్థిక సాక్షరత పెంపొందించేందుకు నిర్వహించిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బ్యాంకుల వినియోగం, పొదుపు ప్రాముఖ్యత, ఇన్సూరెన్స్ అవసరం, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. నల్గొండ సిఎఫ్యల్ కోఆర్డినేటర్ ఉయ్యాల శివ మాట్లాడుతూ ఆన్లైన్ ఫ్రాడ్స్ నుంచి జాగ్రత్తలు పాటించాలని, బ్యాంక్ ఓటీపీ, పిన్, పాస్వర్డు ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వంశీధర్ , వార్డ్ సభ్యులు, సెక్రటరీ, అసోసియేట్ ఇందిరా తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# నకిలీ సంస్థ పేరిట మ్యూల్ ఖాతాలు....



## బ్యాంకు మేనేజర్ సహా నలుగురి అరెస్ట్.....

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** నకిలీ వ్యాపార సంస్థల పేర్లతో మ్యూల్ బ్యాంక్ ఖాతాలు తెరిచి సైబర్ మోసాలకు సహకరిస్తున్న ముఠాను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల్లో జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌కు చెందిన బ్రాంచ్ మేనేజర్, సేల్స్ మేనేజర్ కూడా ఉన్నారు. సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం.. పహాడీ షరీఫ్‌కు చెందిన జవ్వాద్ ఖాద్రీ రిఫాయి, మహమ్మద్ నౌషాద్ సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సైబర్ నేరగాళ్లకు బ్యాంక్ ఖాతాలను సమకూర్చేందుకు పథకం పన్నారు. ఇందులో భాగంగా ఒక షట్టర్‌ను అద్దెకు తీసుకుని, 'స్టార్ అగ్రో ఇండస్ట్రీస్' పేరుతో నకిలీ అద్దె ఒప్పందాలు, తప్పుడు వ్యాపార పత్రాలను సృష్టించారు.ఈ నకిలీ పత్రాల ఆధారంగా జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సేల్స్ మేనేజర్ పాముల ప్రణవరాజ్, బ్రాంచ్ మేనేజర్ శంకర్ రాథీ సహకారంతో కరెంట్ ఖాతా ప్రారంభించారని తెలిపారు. ఖాతా తెరిచిన వెంటనే దానికి సంబంధించిన ఏటీఎం కార్డు, చెక్ బుక్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలతో పాటు సిమ్ కార్డును కూడా సైబర్ మోసగాళ్లకు అప్పగించారన్నారు. దర్యాప్తులో భాగంగా అక్టోబర్ 2025లో ఈ ఖాతా ద్వారా సుమారు రూ. 6.67 లక్షల మేర అక్రమ లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు. నిందితులు పరారీలో ఉండగా, ఫిబ్రవరి 26, 2026న అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు.సైబర్ క్రైమ్స్ పోలీసు విచారణలో.. సదరు బ్యాంకు శాఖలోనే దాదాపు 30కి పైగా మ్యూల్ ఖాతాలు తెరిచినట్లు నిందితులు అంగీకరించారన్నారు.ఈ ముఠా వెనుక ఉన్న ఇతర సభ్యులను, బాధితుల వివరాల కోసం దర్యాప్తు చేస్తామన్నారు. డబ్బు కోసం బ్యాంక్ ఖాతాలు, కేవైసీ పత్రాలను ఇతరులకు ఇవ్వడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. బ్యాంకు సిబ్బంది నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు లేదా ఓుఎవతీఓతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

## ఇంటర్ పరీక్షలు సాఫీగా జరిగేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**ప్రభాత సూర్య నర్సాపూర్ ఫిబ్రవరి 27:** ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు.శుక్రవారం నర్సాపూర్ లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో జరుగున్న పరీక్షలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలని,విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. త్రాగునీరు, విద్యుత్ సరఫరా,అత్యవసర మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

## 24గంటలలో కేసుని చేదించి, బంగారు ఆభరణాలను రికవరీ చేసి బాధితురాలికి అప్పగించిన పోలీసులు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 27:-( ప్రభాత సూర్య):** బ్యాగ్ నుండి పడిపోయిన 9 తులాల బంగారు ఆభరణాలను స్వాదినం చేసుకుని బాధితురాలికి పోలీసులు అప్పగించారని మిర్యాలగూడ డి ఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పోలిస్ సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న ఉదయం సుమారు 11 గంటల సమయములో కొమ్ము రాహేల్ కుమారి అనే మహిళ, నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో తన బంగారపు వస్తువులను బద్రపరుచుటకు వెళ్ళి, అక్కడే బంగారపు వస్తువులున్న తన బ్యాగ్ ను పక్కన పెట్టి, నీళ్ళు త్రాగడానికి వెళ్ళి వచ్చేసరికి ఆమె బ్యాగ్ లో గోల్డ్ ఆర్నమెంట్స్ పెట్టిన ప్లాస్టిక్ కవర్ కనిపించలేదు. ఇట్టి విషయంలో ఆదే రోజు రాత్రి ఫిర్యాదు చేయగా వెంటనే ఎస్ఐ విజయపురి టౌన్ సెక్షన్ 303 (2)బిఎన్ఎస్ లో కేసు నమోదు చేసి, ఎస్ఐ సిబ్బంది బ్యాంక్ వద్ద వున్న సీసీ ఫుటేజ్ ఆదారంగా గోల్డ్ ఆర్నమెంట్స్ గల కవర్ ని తీసుకున్న మహిళను పైలాన్ కాలనీగా గుర్తించి, సదరు మహిళ నుండి 24 గంటలలోపు రికవరీ చేసి పిర్యాదురాలికి బంగారు ఆభరణాలు అప్పగించారు. రికవరీ చేసుకున్న బంగారు ఆభరణాల వివరాలు తెలుపుతూ బంగారు నల్లపూసల గొలుసు 2 తులాల 2 గ్రాములు, బంగారు చంద్రహారం ఒక తులం 6 గ్రాములు, బంగారు పుస్తెల త్రాడు 3 తులాలు రెండు ఉంగరాలు 5 గ్రాములు, ఆరు జతల చెవి దిద్దులు 14 గ్రాములు, మొత్తం 9 తులాలు స్వాదీనం చేసుకుని బాధితురాలికి అందజేశారు.కేసును మిర్యాలగూడ డీఎస్పి ఆద్వర్యములో నాగార్జునసాగర్ సీఐ బి. శ్రీనునాయక్, విజయపురి టౌన్ ఎస్ఐ జి. ముత్తయ్య సిబ్బంది నేరం జరిగిన 24 గంటలలో కేసుని చేదించి, బంగారు ఆభరణాలను రికవరీ చేసినందుకు నల్లగొండ జిల్లా ఎస్పీ వారిని ప్రత్యేకంగా అభినదించారు.

## శేరిలింగంపల్లి లో సేవలాల్ భవన నిర్మాణానికి 2.5 లక్షల విరాళం...

### కేటీఆర్ చేతుల మీదుగా చెక్కు అందజేత...



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : శేరిలింగంపల్లి ప్రాంత అభివృద్ధి, సామాజిక సంక్షేమం పట్ల కట్టుబాటు చూపిస్తూ బీఆర్ఎస్ యువ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్ సేవలాల్ భవన నిర్మాణానికి రూ.2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయలు).విరాళంగా అందించారు. ఈ చెక్కును బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గ చేతుల మీదుగా సేవలాల్ కమిటీ ప్రతినిధి శ్రీనివాస్ నాయక్ కి ఘనంగా అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ సేవలాల్ కమిటీ తరఫున భవన నిర్మాణం కోసం కృషి చేస్తున్న శ్రీనివాస్ నాయక్ ను సేవలను ప్రశంసిస్తూ, సమాజాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. అలాగే యువ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్ సామాజిక బాధ్యతాభావం, సేవా దృక్పథం మరియు నిబద్ధతను అభినందిస్తూ, ఇలాంటి యువతే పార్టీకి మరియు సమాజానికి భవిష్యత్ బలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బా నవతా రెడ్డి , సేవలాల్ కమిటీ సభ్యులు సుభాష్ నాయక్, గోపాల్ నాయక్, సురేష్ నాయక్, బాష్య నాయక్, రమేష్ నాయక్ లు పాల్గొన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గా ప్రసాద్ , సంగారెడ్డి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సమాజ నిర్మాణం అంటే కేవలం మాటలు కాదు, చేతల్లో చూపించాలి అనే సందేశాన్ని ఈ విరాళం ద్వారా పొట్ట నరేందర్ యాదవ్ స్పష్టంగా చాటిచెప్పారు. సేవలాల్ భవనం నిర్మాణం పూర్తయి, సమాజానికి ఒక ఆధ్యాత్మిక మరియు సామాజిక కేంద్రంగా నిలవాలని అందరూ ఆకాంక్షించారు.

## కలెక్టర్ అనురాగ్ జయంతినీ మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకుడు ఎండి గౌస్ .....



**ఆలేరు ఫిబ్రవరి 27 ప్రభాత సూర్య.:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనురాగ్ జయంతిను ఆలేరు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ గౌస్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారంలో సమర్థవంతమైన పరిపాలన అందించాలని గౌస్ కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శకంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

## రేణుకా ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న గణేష్ ముదిరాజ్...



మియాపూర్ ప్రభాత సూర్య :శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్, పిఎ నగర్ లోని తిరుపతి ఇంట్లో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ పాల్గొన్నారు. రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ఈ పవిత్ర కళ్యాణోత్సవం ఎంతో భక్తి, శ్రద్ధలతో, వైభవంగా నిర్వహించగా. ఈ దివ్య వేడుకలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. రేణుక మాత కటాక్షం ఎల్లప్పుడూ మన అందరిపై ఉండాలని, గ్రామంలో శాంతి, సుఖసంతోషాలు నెలకొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు




## మార్చి 1 న ఖమ్మం లో బీసీ రిజర్వేషన్ సదస్సును విజయవంతం చేయండి

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతి నిధి):** ఖమ్మం లో మార్చి 1 న జరగనున్న బిసి సదస్సు పోస్టర్ ఖమ్మం జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 42% బీసీ రిజర్వేషన్ మీద జరుగుతున్నటువంటి కార్యక్రమానికి ప్రొఫెసర్ కోదండరాం హాజరవుతారని బిసి సంఘాలు బిసి మేధావులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిపల్లి రవి అడ్వకేట్స్ నునావత్ రవీందర్ జొన్న బోయిన గోవిందరావు మల్సూర్ సుధాకర్ పమ్మి రవి ఖమ్మం గర్జన వేల్పుల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ కానుక

### యామిని కుటుంబానికి లబ్ధి

### చెక్కు పంపిణీ చేసిన తహసీల్దార్ సర్పంచ్



**ఖమ్మం(ప్రభాత సూర్య ప్రతినిధి):** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం కొండంత అండగా నిలుస్తోందని నేలకొండపల్లి తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రాజారాంపేట గ్రామానికి చెందిన బండ్ల యామినికి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కును ఆమె తల్లి బండ్ల తిరుపతమ్మకు అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి అందజేశారు. ఈ సందర్భంగా రాజారాంపేట సర్పంచ్ రాయపూడి రామారావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆర్థిక సాయాన్ని అందిస్తోందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సకాలంలో చెక్కు మంజూరు కావడం పట్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మధుసూదన్ రమాదేవి కాంగ్రెస్ నాయకులు చిట్టూరి అచ్చయ్య బండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓబిసి లేచి తెలుసుకో ఇక మారదు భారతదేశ.. అనే ఆడియో సిడిని ఆవిష్కరించిన టంగుటూరు గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్...



**ఆలేరు, ఫిబ్రవరి 27 ప్రభాత సూర్య :** ఆలేరు పట్టణంలోని రహదారి బంగ్లాలో ఓబీసీ లేచి తెలుసుకో ఇక మారదు భారతదేశం అనే ఆడియో సీడీని ఘనంగా ఆవిష్కరించారు. ఈ ఆడియోను భైరపాక స్వామి రచించగా, టంగుటూరు గ్రామ సర్పంచ్ జుకంటి అనిల్ చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాలు చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఓబీసీ వర్గాలు తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకొని ఐక్యంగా పోరాడాలని సూచించారు. కుమ్మెర గ్రామంలో జరిగిన చిన్నారి మృతి ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అగ్రకుల దాడులను ఖండిస్తూ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఏసీపీ, డీఎస్పీ, సీఐ స్థాయి అధికారులు వెంటనే స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పెరపు రాములు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఖమ్మంపల్లి శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, శ్రీనివాస్, బోడ శ్రీకాంత్, ఎర్ర జాన్సన్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలకు ముస్తాబైన శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయం

### నాడు పల్లవులు చాళుక్య రాజులతో ఆరంభం .. అదే స్ఫూర్తితో నేటి వరకు జాతర ఉత్సవాలు ప్రారంభం





**వేములపల్లి ఫిబ్రవరి 27 ప్రభాత సూర్య న్యూస్ :** కళ్యాణ ఉత్సవాలకు ఏడు శతాబ్దాల చరిత్ర ఉంది కళ్యాణ ఉత్సవాలకు ముస్తాబయింది శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయం అత్యంత వైభవంగా అలంకరించుకుంది నాటి పల్లవి చాళుక్య రాజుల నుంచి ఆరంభమైన కళ్యాణ ఉత్సవాలు అదే స్ఫూర్తితో కన్నుల పండుగగా నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో ప్రతి ఏటా చేపడుతారు ఎంతో చారిత్రాత్మక కట్టడం కాకతీయుల కాలంలోనే రూపుదిద్దుకున్న ఆలయం క్రీస్తుపూర్వం 14వ శతాబ్దంలోనే గణపతి దేవ చక్రవర్తి చేత నిర్మించిన కట్టడం దక్షిణ భారతదేశాన్ని పాలించిన రాజవంశంలో ఆమనగల్లును ఎలుబడి చేశారు పల్లవులు చాళుక్యులు శాఖలుగా చీలి రాష్ట్ర కుటుంబం అయ్యాయి సామాన్త్ర భాగమైన కాకతీయులు ఆమనగల్లు నుంచి ఆవిర్భవించినట్లు పురావాస్తు శాఖ శాసనాలు వెల్లడిస్తున్నాయి. దక్షిణ భారతదేశాన్ని పాలించిన రాజవంశంలో ఆమనగల్లును ఎలుబడి చేశారు పల్లవులు చాళుక్యులు శాఖలుగా చీలి రాష్ట్ర కుటుంబం అయ్యాయి సామాన్త్ర భాగమైన కాకతీయులు ఆమనగల్లు నుంచి ఆవిర్భవించినట్లు పురావాస్తు శాఖ శాసనాలు వెల్లడిస్తున్నాయి దక్కన్ గులాల్ నాయక్ ప్రొఫెసర్ మనమంద రామారావు కాకతీయ సంచిక పురావస్తు శాఖ రెడ్డి సంచిక పద్మనాయక్ చరిత్ర తదితర పుస్తకాల్లో ఆమనగల్లు చరిత్ర పొందుపరిచి ఉంది ఎన్నో బిరుదులు ప్రతిష్టించి ఆమనగల్లు మండలం పరిపాలన బాధ్యతలు అప్పగించినట్లు చరిత్ర వెల్లడిస్తుంది కాకతీయ రాజుల్లో గణపతి దేవ చరిత్ర ప్రసిద్ధుడు ఈయన కాలంలో ప్రస్తుతం తెలుగు భాష మాట్లాడి భూభాగం కంచి నుంచి ఆరంభమై శ్రీకాకుళం వరకు రాజ్యపాలన సాగింది గణపతి దేవుని తండ్రి మహా దేవరాజు సైన్యాధ్యక్షుడు కాకతీయుల దేవగిరి యాదవులకు జరిగిన యుద్ధంలో మరణించారు తరతరాల కాలం నాటి చరిత్ర ఆమనగల్లు సొంతం చేసుకుంది 910 శతాబ్ద కాలంలో రేచర్ల బ్రహ్మారెడ్డి సర్వ సైన్యాధిపతిగా ఆహ్వానింపబడి వరుసగా కాకతీయ గణపతి చక్రవర్తి కాలం వరకు వీరి ఎలుబడి సాగింది అంతటి ఘన చరిత్రను సొంతం చేసుకున్న ఆమనగల్లు దేవాలయంలో భక్తులు ఎంతో ప్రీతి ప్రాంతంగా పూజలు చేయడం అనవాయితీ కాకతీయుల కాలంలో ఆమనగల్లు మండలం గా పిల్లలమర్రి అంతర్భాగంగా ఉండేదట అలనాడు దోపిడీ దొంగలు దాడులు అధికం కావడంతో గ్రామానికి చెందిన రైతు రేచర్ల చెవిరెడ్డి నాయకత్వంలో గ్రామ రక్షణ దళంగా ఏర్పడి గ్రామాన్ని దొంగల బారి నుండి రక్షించుకున్నట్లుగా తెలుస్తుంది అప్పుడు గణపతి దేవునికి నాడు తండ్రితో కలిసి వచ్చి దేవగిరి యాదవులకు బందీగా చిక్కిపోయాడు దీంతో కాకతీయ రాజ్యం పతనమైంది ప్రస్తుత వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన రేచర్ల బేతిరెడ్డి రుద్రారెడ్డి అన్నదమ్ములు అత్యంత ధైర్యసహసాలతో దేవగిరి యాదవులు చరిత్ర నందిగా ఉన్న గణపతి దేవుడిని విడిపించుకునేందుకు ఏడాదిన్నర కాలం పట్టింది అంట తిరిగి కాకతీయుల సింహాసనాన్ని గణపతి దేవుడు అధిష్టించారు అన్నదమ్ముల ఇద్దరిదీ నిస్వార్థ సేవ ధైర్యసహసాలకు బుద్ధుడై ఆమనగల్లుకు బేతిరెడ్డిని సామంత రాజుగా నియమించారు పిల్లలమర్రి నుంచి నాగులపాటి అన్నారం వాడపల్లి పరిధి వరకు రుద్రా రెడ్డికి వరంగల్ జిల్లా ఎలకుర్తి హవేలీ పొలం పేట రాయప్ప టెంపుల్ విభాగానికి సామంతు రాజులుగా నియమించారు. బేతి రెడ్డికి ఇద్దరు కుమారులు నామిరెడ్డి చెవిరెడ్డి, ఓ రోజు బేతిరెడ్డి రుద్రారెడ్డి వరంగల్ వెళ్లి వస్తూ పిల్లల మర్రి వద్ద పెద్ద మర్రి వృక్షం కింద విశ్రాంతి తీసుకుంటుండగా చెట్టుపై గల పక్షులు గుడ్లగూబలు కొద్ది సమయంలో ప్రమాదం పొంచి ఉందని మర్రి వృక్షం నేలవాల్తుందన్న సంకేతాలు అందించాయట వృక్షం అడుగు భాగంలో నిధి నిక్షేపాలు ఉన్నాయని సంభాషించుకున్న తీరును గమనించి బేతి రెడ్డి రుద్రారెడ్డిలు పక్కకు రాగా అదే నిజమైందట ఆ ధనంతోనే పిల్లలమర్రిలో త్రికుంటేశ్వర ఆలయం నాగులపాటి అన్నారంలో నాగేశ్వర ఆలయం వాడపల్లిలో మీనాక్షి అజ్ఞాతేశ్వరాలయం రామునికి ప్రీతిపాత్రమైన రామేశ్వరం రామలింగేశ్వర ఆలయాలు నిర్మించారు బేతి రెడ్డి తదుపరి నామిరెడ్డి చెవిరెడ్డిలు పరిపాలించారు నామిరెడ్డి పాలన గణపతి దేవునికి సంతానం కలిగి రుద్రమదేవి జన్మించింది ఆ సమయంలో స్త్రీ కి రాజ్యపాలన చేసే ఆది కారం లేదు అయినప్పటికీ రుద్రమదేవినీ మగసంతానంగా నమ్మించి పాలన సాగించినట్లు చరిత్ర ఆధారాలు స్పష్టం చేస్తున్నాయి

**ఎకరం నర స్థలంలో గుడి నిర్మాణం**

గణపతి దేవ చరిత్ర ఆమనగల్లు విశిష్టతను దృష్టిలో ఉంచుకొని గుట్టపై ఎకరం ఆలయాన్ని నిర్మించారు ఈ ఆలయం శివలింగం ప్రతిష్టించినందుకుగాను తిప్పర్తి మండలం మామిడాల నుంచి తీసుకొస్తున్నండగా ఆలయ సమీపంలోకి రాగానే చెరువులో పడిపోయింది ఇక వెలికితీయడం కష్టతరంగా భావించిన వేద పండితులు నిర్ణయించిన ముహూర్తానికి గోధుమ పిండితో శివలింగాన్ని సిద్ధం చేసి ప్రతిష్టించారు

## అనాధ శవానికి గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించిన. ఎమ్. డి. ఆర్.ఫౌండేషన్....



**పటాన్చెరు ఫిబ్రవరి 27 ప్రభాత సూర్య :** పటాన్చెరు ప్రాంతంలో బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న ఓ వృద్ధురాలు మరణించగా, ఆమెకు ఎవరూ లేని పరిస్థితిలో మానవత్వంతో ముందుకొచ్చింది వీణ= ఫౌండేషన్. సమాజం పక్కన పెట్టిన ఆ నిరాధార వృద్ధురాలికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించి తమ సేవాభావాన్ని చాటుకుంది. మరణం ముందు మనిషికి ఎంత బాధ ఉన్నా, చివరి ప్రయాణం గౌరవంగా జరగాలి అన్న భావంతో ఫౌండేషన్ సభ్యులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి సాంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు పూర్తి చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా వీణ= ఫౌండేషన్ సమాజానికి ఒక ఆదర్శంగా నిలుస్తోంది. ఎవరూ లేని వారి కోసం నిలబడటం, వారి చివరి క్షణాల్లో అండగా ఉండటం నిజమైన మానవత్వం. మన చుట్టూ ఇలాంటి నిరాధారులు కనిపిస్తే వారికి సహాయం చేయడం మన సామాజిక బాధ్యత.



## గీత కార్మికుడు సుర్వి శంకరయ్య మరణం బాధాకరం

### గీత పనివరాల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 27(ప్రభాత సూర్య ):** గీతా పనివారాల సంఘం మండల నాయకులు సుర్వి శంకరయ్య మరణం బాధాకరమని గీత పనివారాల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన సుర్వి శంకరయ్య అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని గీత పనివారాల సంఘం నాయకులు పరామర్శించి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన గీత కార్మిక సంఘానికి సొసైటీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మొగుదాల సత్తయ్య గౌడ్, సుర్వి ముత్యాలు, సుర్వి రాములు, మొగుదాల యాదయ్య,కొండ సత్తయ్య,లక్ష్మయ్య, మొగుదల నరేష్ తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గా డా. కే వి కృష్ణారావు ఎన్నిక

ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గా డా.కేవి కృష్ణారావు ను ఎన్నికచేస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ ప్రకటించారు. తనికి ఇచ్చిన ఈ పదవి పట్ల డా.కేవి కృష్ణా రావు సంతోషము వ్యక్తం చేస్తూ పదవిని ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు కి ప్రత్యేక ధన్యవాదాలను కృతజ్ఞతల ను తెలిపారు. ముమ్ముందు రెట్టింపు ఉత్సాహం తో తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయించడం కోసం పోరాడుతానని అన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతాం





## మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్

**ఆలేరు, ఫిబ్రవరి 27 (ప్రభాతసూర్య):** పార్టీలకు అతీతంగా ఆలేరు మున్సిపల్ పాలకవర్గం సమన్వయంతో పట్టణాన్ని అభివృద్ధి పథంలో దూసుకెళ్లిస్తామని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆలేరు వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన నూతన 12వ వార్డు కౌన్సిలర్‌కు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పక అమలు చేస్తామని వెల్లడించారు. ఆర్యవైశ్య సంఘానికి చెందిన మార్కెట్ సముదాయాల అభివృద్ధి కోసం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సహకారంతో నూతన నిర్మాణాలు చేపడతామని తెలిపారు. రాజకీయ భేదాభిప్రాయాలకు అతీతంగా అందరి సహకారంతో పట్టణాభివృద్ధి సాధిద్దామని పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రధాన సమస్యలపై కూడా చర్చించారు. మున్సిపల్ భవనం నిర్మాణం, మెయిన్ రోడ్డుపై మున్సిపల్ మార్కెట్ నిర్మాణం, చెత్త డంపింగ్ యార్డు ఏర్పాటు, ముఖ్య ప్రాంతాల్లో స్మశాన వాటికల నిర్మాణం వంటి అంశాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలేరు అభివృద్ధి దృష్ట్యా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం ప్రజాప్రతినిధులు, నాయకులు, సంఘాల ప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, కౌన్సిలర్లు పాకాల మౌనిక, వానరాశి మరియమ్మ, యాట శివ, బీజని కళ్యాణి, మధు, పాసికంటి సంపత్, బొట్ల సంపత్, జిట్ట నీరజ, జూకంటి సంపత్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ. ఎజాజ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకరి సుజన్ తదితరులకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఐడియా శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు పసుపునూరి వీరేశం, జిల్లా కమిటీ సభ్యులు సముద్రాల సత్యం, సొల్లేటి ప్రకాష్, ఆర్యవైశ్య కార్పొరేషన్ జిల్లా ఇన్‌చార్జ్ బజ్జూరి రవీందర్, పట్టణ వైశ్య సంఘం నాయకులు గండి అంజయ్య, సరాబు సంతోష్, మురారి శెట్టి వెంకటేష్, మురారి శెట్టి అశోక్, లీల రామన్న, సముద్రాల రవి, మంచన మల్లేశం, పొద్దుటూరు ఉపేందర్, మురారి శెట్టి రాజేశ్వర్, బి శ్రీధర్, సముద్రాల శ్రీధర్, పొద్దుటూరు కుమార్, నాగబండి నాగరాజు, సొల్లేటి నాగయ్య, మురారి శెట్టి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాఅమీన్‌పూర్ గ్రామంలో ఇఫ్తార్ విందు





## ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**అమీన్‌పూర్, ఫిబ్రవరి 27 ప్రభాత సూర్య :** మండలం లోని పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని అమీన్‌పూర్ గ్రామంలోని మస్జిద్-ఈ-ఆలంగీర్ వద్ద ఇఫ్తార్ విందు అత్యంత వైభవంగా జరిగింది. మహమ్మద్ మోయిన్ ఖాన్ (అలియాస్ బాబా బాయ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుమారు 800 మంది ముస్లిం సోదరులు పాల్గొని సామూహిక ప్రార్థనల అనంతరం ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. వారితో పాటు అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ:"రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక. ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ రోజున అందరూ కలిసి మెలిసి విందులో పాల్గొనడం సంతోషంగా ఉంది. గంగా-జమునా తెహజీబ్‌కు అమీన్‌పూర్ నిదర్శనంగా నిలుస్తోంది. ముస్లిం సోదరులకు అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను," అని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు బాబా బాయ్ మాట్లాడుతూ, రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టే సోదరుల కోసం ప్రతి ఏటా ఈ సేవను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ కృష్ణ, మాజీ కోఆప్షన్ నెంబర్ తలారి రాములు, మాజీ కో ఆప్షన్ నెంబర్ యునుస్,అమీన్పూర్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రమోద రెడ్డి, కొల్లూరు గోపాల్, ఆసిఫ్ ,కొల్లూరి యాదగిరి, గాలి గిరి, మైపాల్ రెడ్డి, దాసు యాదవ్, ఐలాపురం నర్సింగ్ రావు, అమీన్పూర్ గ్రామ పెద్ద బి ఆర్ ఎస్ పార్టీ మైనారిటీ మండల ప్రెసిడెంట్ శోకత్ అలీ, మైనార్టీ పెద్దలు, మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్ రీడర్ లకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంచాలి

## ఏ ఈ కి సమ్మె నోటీసు లు అందజేసిన విద్యుత్ మీటర్ రీడర్ లు



**తుర్కయంజాల్,ప్రభాత సూర్య: :** మార్చి 1 వ తేదీ నుంచి స్పాట్ బిల్లింగ్ బంద్ చేయడంతో తుర్కయంజాల్ డివిజన్ లో పని చేసే విద్యుత్ మీటర్ రీడర్ లు ఉద్యోగ భద్రత కోల్పోయి ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని విద్యుత్ మీటర్ రీడర్ తుర్కయంజాల్ సెక్షన్ అధ్యక్షులు తెలగమల్ల గణేష్ అన్నారు. మార్చి 1 వ తేదీన చేపట్టే సమ్మె నోటీసు ను శుక్రవారం ఇబ్రహీంపట్నం విద్యుత్ డివిజన్ కార్యాలయం లో తుర్కయంజాల్ ఏ.ఈ రవీందర్ రెడ్డి కి విద్యుత్ మీటర్ రీడర్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీజీఎస్పీడీసీఎల్ కంపెనీలో సుమారు 1600 వందల మంది కార్మికులు గత 25 సంవత్సరాలుగా కాంట్రాక్టర్ల ద్వారా ఫీస్ రేట్ పద్ధతిన స్పాట్ బిల్లింగ్ మీటర్ రీడర్ లుగా పని చేస్తున్నామన్నారు. ప్రతి నెల 16 వ తేదీ వరకు ఉన్న స్పాట్ బిల్లింగ్ ప్రస్తుతం 6 వ తేదీ వరకు కంప్లీట్ చేయాలని తమపై అధికారులు వత్తిడి చేస్తున్నారనీ, దీంతో తమ జీతం తగ్గి పోయి పని భారం పెరుగుతుందన్నారు. అలాగే టీజీఎస్పీడీసీఎల్ కంపెనీలో 16 వ తేదీ వరకు స్పాట్ బిల్లింగ్ చేస్తున్నామని, మిగిత 12 రోజులు సెమిస్కిల్ల్ ఆర్డర్ కాపీ ద్వారా పని కల్పించారన్నారు. దీంతో ఒక స్పాట్ బిల్లింగ్ కార్మికునికి నెలకు 20,000 రూపాయలు నుంచి 25,000 వేల రూపాయల జీతం వస్తుందన్నారు. అదే టీజీఎస్పీడీసీఎల్ కంపెనీలో ఒక స్పాట్ బిల్లింగ్ కార్మికునికి రూరల్ ఏరియా లో 4,000 రూపాయలు, టౌన్ ఏరియా లో 8,000 రూపాయలు జీతము వస్తుందని, దీని వల్ల కార్మికులు తీవ్రంగా నష్ట పోతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యుత్ మీటర్ రీడర్ లకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంచాలని, హామీలు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా మీటర్ రిడర్స్ సమ్మె చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పవన్,సభ్యులు శివ, రాకేష్, శ్రీకాంత్, ప్రవీణ్,నవీన్,శ్రీధర్,వి. శివ,గణేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం జిల్లాకు కాటమరాజు పేరు పెట్టాలి -- యాదవ్ సంఘాల డిమాండ్



**మార్కాపురం, ఫిబ్రవరి 27(ప్రభాత సూర్య):** మార్కాపురం కేంద్రంగా ఏర్పడబోయే కొత్త జిల్లాకు “కాటమరాజు జిల్లా”గా పేరు ప్రకటించాలని యాదవ్ జేఏసీ జిల్లా యూత్ ప్రెసిడెంట్ సుధాకర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ, కాటమరాజు పేరు దక్షిణాది రాష్ట్రాల తెలుగు యాదవుల వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు జిల్లాలకు చారిత్రక మహనీయుల పేర్లు నామకరణం చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అందులో భాగంగా ఎన్.టి.ఆర్. జిల్లా, వైయస్సార్ జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లా, అన్నమయ్య జిల్లా వంటి జిల్లాలకు ప్రముఖుల పేర్లు పెట్టినట్లు తెలిపారు. అదే విధంగా మార్కాపురం కేంద్రంగా ఏర్పడనున్న జిల్లాకు కాటమరాజు పేరు ప్రకటించే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టేందుకు యాదవ్ సంఘాలు సిద్ధంగా ఉన్నాయని సుధాకర్ యాదవ్ స్పష్టం చేశారు. యాదవుల ఆత్మగౌరవానికి చిహ్నంగా కాటమరాజు పేరును నిలబెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.



## గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం,మండలకేంద్రంలో సర్టిఫికేట్స్ అందజేత

**తుర్కపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతసూర్య:** గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉప సర్పంచ్లు ,వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో 265 మంది వార్డు సభ్యులు పాల్గొన్నట్టు తెలిపారు. శిక్షణ పూర్తయిన వార్డు సభ్యులకు సర్టిఫికెట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, మాస్టర్ ట్రైనర్స్ సాయికుమార్, అల్తాఫ్, పవన్ కుమార్, గణేష్, పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీ పరిధిలో అన్ని ఆస్తులపై వివరణాత్మక పట్టణ నక్షా సర్వే వ్యవసాయ భూముల తరహాలోనే



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 27:- (ప్రభాత సూర్య) :** పట్టణ ప్రాంత భౌగోళిక సమాచారం, పట్టణ భూములు, ఆస్తుల హక్కులు కల్పించే నక్షా (నేషనల్ జియో స్పెషియల్ నాలెడ్జి - బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబిటేషన్స్)భూ రికార్డుల హక్కులు కల్పించడానికి రెవిన్యూ, ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్, మునిసిపల్, భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చేపడుతున్న ఒక ఫ్లాగ్‌షిప్ పథకం మిర్యాలగూడ మున్సిపాలిటిలో ముమ్మరంగా జరుగుతుంది. మున్సిపాలిటీలో సర్వే ఐదు బృందాలు ఈ పథకం ద్వారా పట్టణ ప్రాంతాల్లోని భూములు, ఆస్తులపై భౌగోళిక సమాచార ఆధారిత కడాస్ట్రల్ సర్వే నిర్వహించి, వ్యవసాయ భూముల తరహాలోనే పట్టణ భూములకు కూడా హక్కుల రికార్డు (రికార్డు అఫ్ రైట్స్ -- ఆర్ఓఆర్) ఏర్పాటు చేయడం, నూతన ఇంటి నంబర్లు లక్ష్యంగా పెట్టుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో నక్షా పథకాన్ని పైలట్ ప్రాజెక్టుగా 10 మున్సిపాలిటీల్లో అమలు చేయడానికి ఎంపిక చేశారని అందులో మిర్యాలగూడ మున్సిపాలిటీ ఒకటన్నారు. రాష్ట్రంలోని 9 మున్సిపాలిటీలతో పైలట్ ప్రాజెక్టు కింద మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ఆస్తులపై వివరణాత్మక పట్టణ సర్వే (డిటైల్డ్ టౌన్ సర్వే -- డీటీఎస్) నిర్వహించి కడాస్ట్రల్ రీ--సర్వే చేపడతారు. సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెలలో విమాన సర్వే (ఏరియల్ ఫ్లైయింగ్ ) నిర్వహించారు. పట్టణానికి సంబంధించిన 2డి ఆర్థో--రెక్టిఫైడ్ చిత్రాలు, 3డి భౌగోళిక డేటా రూపొందించబడుతుందన్నారు. సర్వే డేటా ఖచ్చితత్వాన్ని నిర్ధారించేందుకు జిఎన్ఎస్ఎస్ రోవర్లు, డేటా సేకరణ టాబ్లెట్ల సహాయంతో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నారు. సర్వేను పూర్తి చేయడానికిగాను 5 టీమ్స్ చేస్తున్నారు. పంట పొలాల సర్వే నంబర్లా సర్వేతో కొత్త ఇంటి నంబర్లు, పట్టణ భూముల సర్వే నంబర్లు వస్తాయని మునిసిపల్ టిపిఎస్ కె.అంజయ్య అన్నారు. పట్టణ ప్రజలు ఇంటికి సంబంధించిన వివరాలు తెలపాలన్నారు. నక్షా సర్వేలో టిపిబిఓ చరణ్, సర్వేయర్ ఖదీర్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



మిర్యాలగూడ, ఫిబ్రవరి 27:-సమాజంలో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి వాటి సాధన కోసం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి కోరారు. శుక్రవారం నాడు మండలం రుద్రారం గ్రామంలో జరిగిన శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న దివాలా కోరు విధానాలపై ప్రజా సమీకరణ చేయాలని చెప్పారు. ప్రభుత్వాలు చేపడుతున్న పథకాలలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని ప్రతి పథకాన్ని సామాన్య ప్రజానీకానికి ఉండేలా చూడాలని కోరారు. పార్టీ సభ్యులకు ఎప్పటికప్పుడు శాఖ సమావేశాలు జరుపుతూ ప్రస్తుత పరిస్థితులను వివరించాలన్నారు. అదేవిధంగా యువకులను పార్టీ సభ్యులుగా తీసుకొని వారిలో రాజకీయ అవగాహన సిద్ధాంత అవగాహన కల్పిస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లండని ఆయన పిలుపు నిచ్చారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, రంగారెడ్డి, పట్టణ కార్యదర్శి గౌతమ్ రెడ్డి, సీతారాములు, పి శ్రీనివాస్ వెంకటేశ్వర్లు కేకలు పాల్గొన్నారు.



# గాంధీ విగ్రహం పెడతానికి డబ్బులు ఉంటాయి కానీ విద్యార్థుల ఫీజుల బకాయిలకు డబ్బులు ఉండవా ??

**గత ఐదు సంవత్సరాలుగా రావలసిన ఏడువేల కోట్ల ఫీజుల రీయంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలి**

**సచివాలయంలో సిఎస్ ను కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**

**ప్రభాత సూర్య మాడుగుల పల్లి మండలం (పిబ్రవరి 27)ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో ఫీజుల రీయంబర్స్మెంట్ స్కాలర్ షిప్ లు రాక 22 లక్షల మంది పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, పీజుల రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయని ప్రభుత్వం, ఐదు వేల కోట్లతో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం తగదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు.సచివాలయంలో బిసి ప్రతినిధుల బృందం లింగంగౌడ్ అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే రామకృష్ణారావు తో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని సిఎస్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, కనకాల శ్యాంకుర్మ,గౌడుగు మహేష్ యాదవ్,ఈడిగ శ్రీనివాస్ గౌడ్,బొల్లెపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు

# తహసీల్దార్ కార్యాలయం కేంద్రంగా అక్రమాల ఆరోపణలు -- బాధ్యులెవరు?



**గట్టుప్పల్ ప్రభాత సూర్య ఫిబ్రవరి27:**గట్టుప్పల్ మండలంలో భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది.తహసీల్దార్ కార్యాలయాన్ని కేంద్రంగా చేసుకుని జరుగుతున్న పరిణామాలు ప్రజల్లో అనుమానాలు, ఆందోళనలను మరింత పెంచుతున్నాయి. భూ రికార్డులను పరిరక్షించాల్సిన రెవెన్యూ వ్యవస్థ నిజంగా నిబంధనల ప్రకారమే పనిచేస్తోందా? లేక కొందరి వ్యక్తిగత ప్రయోజనాలకు వేదికగా మారిందా? అన్న ప్రశ్నలు మండలవ్యాప్తంగా వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో బాధితులు ఒక్కొక్కరుగా భూ వివాదాలకు సంబంధించిన అంశాలను వెలుగులోకి తీసుకొస్తున్నారు. సోమరాజుగూడ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 218 లో పగిల్ల వెంకటమ్మకు చెందిన 3 ఎకరాల 37 గుంటల భూమిని 1998లో భూ రికార్డుల్లో అక్రమంగా మార్పులు చేసి 2 ఎకరాల 37 గుంటలుగా చూపినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ భూమిపై కోర్టులో వివాదం కొనసాగుతుండగానే, 2013లో కేసు నడుస్తున్న సమయంలోనే, అలాగే 2025లో మూడవ వ్యక్తికి ఒకసారి 30 గుంటలు, మరోసారి 10 గుంటలుగా పట్టాలు మంజూరు కావడం తీవ్ర అనుమానాలకు దారి తీస్తోంది.కోర్టు పరిధిలో ఉన్న భూమిపై ఈ విధంగా పట్టాలు ఎలా మంజూరయ్యాయి? ఇందుకు ఆదేశాలు ఎవరు ఇచ్చారు? పూర్తి బాధ్యత ఎవరు వహించాలి? అన్న ప్రశ్నలకు ఇప్పటివరకు సమాధానం రావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే మండలంలోని తెరటుపల్లి గ్రామంలో మరో వివాదం వెలుగులోకి వచ్చింది. సర్వే నెంబర్ 444 లో అమ్మిన భూమికంటే ఎక్కువగా భూమి రిజిస్ట్రేషన్ చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అంశంపై ఆర్.ఐని ప్రశ్నిస్తే ఇది తహసీల్దార్ తప్పిదం వల్ల జరిగిందని చెబుతుండగా, తహసీల్దార్‌ను అడిగితే ఆర్.ఐ తప్పిదమే కారణమని పేర్కొంటున్న పరిస్థితి నెలకొంది. దీంతో బాధ్యత ఎవరిది? అన్న ప్రశ్న మరింత తీవ్రంగా మారింది.సాధారణంగా ప్రతి భూ నమోదు, ప్రతి పట్టా మంజూరు చట్టబద్ధ పరిశీలనతో పాటు క్షేత్రస్థాయి విచారణ (ఫీల్డ్ వెరిఫికేషన్) తర్వాతే జరగాలి. కానీ ఈ వ్యవహారాల్లో నిజంగా ఫీల్డ్ ఎంక్వయిరీ జరిగిందా? పంచనామాలో సాక్షులుగా చూపిన వ్యక్తులు వాస్తవంగా అక్కడ హాజరయ్యారా? లేక పేరుకే నమోదు చేశారా? అన్న అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఇక అదే గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 353 లో ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంలో ఇప్పటివరకు సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేశారా? అక్రమ కబ్జాదారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? లేక ఈ అంశాన్ని కూడా నిర్లక్ష్యం చేస్తున్నారా? అన్న ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.ఇదే తరహాలో మండలంలోని సర్వే నెంబర్ 2 భూముల విషయంలోనూ పాత రికార్డుల్లోని లోపాలను ఆసరాగా చేసుకుని అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కో రిజిస్ట్రేషన్ వెనుక లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయనే ప్రచారం ఎందుకు జరుగుతోందన్న ప్రశ్నలు ప్రజల్లో తీవ్రంగా తలెత్తుతున్నాయి.ఈ వ్యవహారంపై స్పందించిన కలెక్టర్, ఆర్‌డీఓ చేత విచారణ జరపాలని ఆదేశాలు ఇచ్చినట్టు సమాచారం. తహసీల్దార్ కార్యాలయం కేంద్రంగా జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిగితేనే బాధితులకు న్యాయం జరుగుతుందన్న ఆశాభావాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఈ విచారణతో తమకు ఉపశమనం కలుగుతుందని బాధితులు భావిస్తున్నారు.

# ఏఐతో నైపుణ్యాభివృద్ధి





**కొత్త అవకాశాలకు బాటలు**

**గీతం ఆతిథ్య ఉపన్యాసంలో సైయంట్ సీనియర్ ఉపాధ్యక్షుడు రాజేంద్ర కుమార్ పాత్రో.**

**పటాన్చెరు ఫిబ్రవరి 27 ప్రభాత సూర్య :** మండలం లోని కృత్రిమ మేధస్సు (ఏఐ) తరచుగా ఉద్యోగాలను పునర్నిర్మించే విఘాతకరమైన శక్తిగా పరిగణిస్తున్నప్పటికీ, ఇది ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధికి కొత్త అవకాశాలను కూడా తెరుస్తుందని హైదరాబాదులో సైయంట్ సీనియర్ ఉపాధ్యక్షుడు, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ గ్లోబల్ డెలివరీ హెడ్ రాజేంద్ర కుమార్ పాత్రో అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం 'ఏరోస్పేస్ పరిశ్రమ -- పురోగతి, ధోరణి, ఉద్భవిస్తున్న అవకాశాలు' అనే అంశంపై శుక్రవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.తన ప్రసంగంలో, వర్ధమాన ఏరోస్పేస్ ఇంజనీర్లు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను, ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్ ను స్వీకరించాలని పాత్రో ప్రోత్సహించారు. సరైన సాధనాలు, పరిణతితో కూడిన విద్యార్థులు ఉత్పత్తి రూపకల్పన, ఇంజనీరింగ్ వర్క్ ఫ్లోలను గణనీయంగా మెరుగుపరచడానికి ఏఐని ఉపయోగించుకోగలరని చెప్పారు. ఏఐ ప్రాథమికంగా సీఏడీ (జూణ) నమూనాల సృష్టిని మార్చగలదా అనే ప్రశ్నను కూడా లేవనెత్తుతున్నాయన్నారు.వాణిజ్య విమానాల పరిణామం, ప్రస్తుత వాతావరణం, భవిష్యత్తు పోకడలు, కీలక సవాళ్లు వంటి అంశాలపై పాత్రో మాట్లాడుతూ ప్రపంచ ఏరోస్పేస్ పరిశ్రమపై లోతైన అవగాహనను కల్పించారు. విమాన ఇంజిన్లు, నిర్మాణాలు, వ్యవస్థలు, ఇంటీరియర్స్, ఏవియానిక్స్, నిర్వహణ, మరమ్మతు, ఓవర్ హాల్ (ఎంఆర్వో) వంటి ప్రధాన రంగాల గురించి ఆయన చర్చించారు. భారతదేశంలో పెరుగుతున్న విమానయాన రంగాన్ని ప్రస్తావిస్తూ, 2030 నాటికి మనదేశంలోని విమానాల సంఖ్య రెట్టింపు కావచ్చని ఆయన జోస్యం చెప్పారు. దేశవ్యాప్తంగా విస్తరించిన ఎంఆర్వో సామర్థ్యాలకు బలమైన డిమాండ్ ఏర్పడుతుందని పాత్రో అంచనా వేశారు.విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, కోర్ ఇంజనీరింగ్ పరిజ్ఞానాన్ని ప్రోగ్రామింగ్, ఆటోమేషన్ నైపుణ్యాలు, ఏఐ సాధనాల పరిచయంతో కలపడం యొక్క ప్రాముఖ్యతను సైయంట్ ఉపాధ్యక్షుడు నొక్కి చెప్పారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించాలని విద్యా సంస్థలకు ఆయన సూచించారు. చదువుకుంటున్న సమయంలోనే విద్యార్థులు అర్థవంతమైన పారిశ్రామిక శిక్షణను కూడా పొందాలని ప్రోత్సహించారు.తొలుత, గీతం కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి అతిథిని స్వాగతించి, సత్కరించారు. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ. అక్తర్ ఖాన్ స్వాగతోపన్యాసం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయి కిషోర్ జుజ్జువరపు కార్యక్రమ సమన్వయంతో పాటు వందన సమర్పణ కూడా చేశారు. ఈ ఆతిథ్య ఉపన్యాసం విలువైన పరిశ్రమ అంతర్దృష్టులను అందించడమే గాక, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏరోస్పేస్ రంగంలో ఉద్భవిస్తున్న అవకాశాల కోసం సిద్ధం కావడానికి విద్యార్థులను ప్రేరేపించింది.

# అంగన్వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి


**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతి**



మిర్యాలగూడ , ఫిబ్రవరి 27:-( ప్రభాత సూర్య )బీ అంగన్వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అంగన్వాడీ టీచర్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే అంగన్వాడీ కేంద్రాలకు కూడా మార్చి 15 నుంచి ఒక్క పూట బడికి అనుమతి ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అలాగే ప్రీ-ప్రైమరీ విద్యను అంగన్వాడీ కేంద్రాల ద్వారానే నిర్వహించి, అంగన్వాడీ టీచర్లను ప్రీ-ప్రైమరీ టీచర్లుగా గుర్తించి కనీస వేతనం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మే నెలలో టేక్ హోమ్ రేషన్ పంపిణీకి అనుమతి ఇవ్వాలని, ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, ఆయా నుంచి టీచర్‌గా పదోన్నతి పొందిన వారికి తగిన వేతనం చెల్లించే అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ అంశాలన్నింటినీ సమగ్రంగా వివరించిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకి అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరమణ, ప్రాజెక్టు అధ్యక్షురాలు రోజా, కార్యదర్శి సైదమ్మ, సరిత, ఉపాధ్యక్షురాలు రషీదా, సహాయ కార్యదర్శి శైలజతో పాటు పద్మ, పార్వతి, రాణి, రాములమ్మ, జయశ్రీ, శ్రీలక్ష్మి, రుద్రమ్మ, వెంకటమ్మ, మణెమ్మ పాల్గొన్నారు.

# ఇంటి తాళం పగులగొట్టి విదేశీ కరెన్సీ చోరీ....



**మియాపూర్ ప్రభాత సూర్య :** మియాపూర్‌లో ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన గృహ యజమాని ఇంట్లోకి చొరబడి గుర్తు తెలియని వ్యక్తులు విదేశీ కరెన్సీతో పాటు దుస్తులు అపహరించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం ప్రాజయ్ షెల్టర్స్, బీకే ఎన్‌క్లేవ్‌కు చెందిన పర్వతం శ్రీనివాసులు రెడ్డి (54) ఈ నెల 22న కార్యాలయ పనిమీద మెదక్‌కు వెళ్లగా, 25న ఉదయం తన ఇంటి తాళం పగులగొట్టి లోపల సామాను చిందరవందరగా పడివున్నట్లు పొరుగువారు ఫోన్‌లో సమాచారం ఇచ్చారు. వెంటనే ఇంటికి చేరుకున్న ఆయన పరిశీలించగా 800, మలేషియా రింగిట్ 680, వెస్ట్ ఆఫ్రికా ఘానా కరెన్సీ సీడి 1,600, థాయ్ బాత్ 200, సింగపూర్ డాలర్లు 150తో పాటు కొన్ని దుస్తులు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఇద్దరు మైనర్లు కాగా, ప్రధాన నిందితుడిగా బొల్లారం ప్రాంతానికి చెందిన యువకుడిని అరెస్టు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. నిందితుల వద్ద నుంచి సీడి 600, 400, సింగపూర్ కరెన్సీ 20 స్వాధీనం చేసుకోవడంతో పాటు ఘటనకు ఉపయోగించిన స్కూటీ, మొబైల్ ఫోన్‌ను కూడా పోలీసులు సీజ్ చేశారు. మిగిలిన నిందితుల పాత్రపై విచారణ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# శిక్షణ పొందిన నస్తీపూర్, ముచ్చర్ల గ్రామపంచాయతీ పాలకవర్గలు

**ఐదు రోజుల శిక్షణ తరగతులు పూర్తి**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 27:** శుక్రవారం నాడు హత్నూర మండలంలోని అభివృద్ధి కార్యాలయంలో నూతన పంచాయతీ పాలకవర్గ సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు మండల అధికారులు.శిక్షణ పొందిన సభ్యులకు పాలన మీద పట్టు ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎండీపీవో శంకర్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మణిదీప్ పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున నస్తీపూర్ సర్పంచ్ ప్రమీల సాయిలు, ఉప సర్పంచ్ మహేందర్, వార్డు మెంబర్లు శంకర్, ఎల్లమ్మ, దశరథ, మమత, మౌనిక, కళ్యాణ్ రాజ్, వరిగుంతం రేణ, ముచ్చర్ల సర్పంచ్ యాదగిరి, ఉప సర్పంచ్ చిత్తారి పార్వతి, వార్డు మెంబర్లు మీనంపల్లి గణేష్, ఉట్ల సౌందర్య, తాల్క మాధవి, తాల్క సుధాకర్,మచ్కురి మల్లమ్మ, మచ్కురి శ్రీకాంత్, చిత్తారి అశోక్ పాల్గొన్నారు.



# పరీక్షల దృష్ట్యా చదువుపై పూర్తి ఏకాగ్రత పెట్టాలి

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య .. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 27:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో, విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. శుక్రవారం జిల్లాలోని కంది మండలం కాశీపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (మైనార్టీ )ను,అంగన్‌వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆకస్మికంగా పరిశీలించారు.మొదట పాఠశాలలో తరగతి గదులు, వాష్‌రూములు, ఆవరణ పరిశుభ్రతను పరిశీలించిన కలెక్టర్, మధ్యాహ్న భోజన నాణ్యత నుపరిశీలించారు.మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని స్పష్టంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన కలెక్టర్ ప్రావీణ్య, పరీక్షలు దగ్గర పడుతున్నందున సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని, క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు.స్పెషల్ క్లాసులు జరుగుతున్నాయా, సిలబస్ పూర్తి అయ్యిందా అనే అంశాలపై విద్యార్థుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని కృషితో ముందుకు సాగితే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయనిప్రోత్సహించారు.పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించిన కలెక్టర్ ప్రతి రోజు శుభ్రత తప్పనిసరిగా ఉండాల నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి మౌలిక వసతులు, పిల్లలకు అందిస్తున్న ఆహారం, మెనూ అమలు పరిస్థితులను పరిశీలించారు. చిన్నారులకు పంపిణీ చేసే షూలు అందరికీ చేరాయా? అనే వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. తరువాత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు . గ్రామంలో మంజూరైన ఇండ్ల సంఖ్య, నిర్మాణ దశలు, లబ్ధిదారుల ఖాతాల్లో నిధుల జమ పరిస్థితులపై ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈలతో సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లకు ఫోటో కాప్చరింగ్ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, పంచాయతీ సెక్రటరీ, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు

## ఇందిరమ్మ ఇళ్లు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య






**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 27:-** వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు, టూ బిహెచ్కే గృహాలు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులు, గ్రామీణ త్రాగునీటి సరఫరాపై శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఆయా శాఖల అధికారులు, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించి మండల వారీగా సమీక్షించారు. జిల్లాలో వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా ప్రతి గ్రామంలో ముందస్తు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఏ మండలంలోనూ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదన్నారు. బోర్వెల్స్ ఫ్లషింగ్, మోటార్ల రిపేర్, పైపుల లీకేజీ రిపేర్లు తదితర పనులకు గ్రామపంచాయతీ నిధులు వినియోగించాలని సూచించారు. తాగునీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలని,ఏవేని సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. నీటి సమస్యలుపునరావృతమవుతున్న గ్రామాలను ఎంపీడీవోలు స్వయంగా సందర్శించి ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమన్వయం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని చెప్పారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద మెటీరియల్ కంపోనెంట్‌కు అనుగుణంగా గ్రామపంచాయతీల్లో లేబర్ వినియోగం పెరగాలని, షెల్ఫ్ ఆఫ్ వర్క్స్ సక్రమంగా అమలు చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. చేపట్టిన పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలన్నారు. మంజూరైన అంగన్వాడి భవనాలను పాఠశాల ప్రాంగణంలో ఉండేలా మార్కింగ్ చేసి గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. స్కూల్ టాయిలెట్లు, అంగన్వాడి, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాల కాంపౌండ్ వాల్స్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరులు అందేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న ఇళ్ల గ్రౌండింగ్, నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అవసరమైతే ఎస్‌హెచ్‌జీ గ్రూపుల ద్వారా రుణ సౌకర్యం కల్పించాలని, చెల్లింపుల సమస్యలు ఉంటే వివరాలు సమర్పించాలని సూచించారు. టూ బిహెచ్కే గృహాల కోసం ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎల్-2 బెనిఫిషియరీల జాబితాను సేకరించి సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో జానకి రెడ్డి, డీఆర్డీఓ జ్యోతి, హౌసింగ్ పీడీ చలపతిరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రఘువీర్, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులు, హౌసింగ్ ఏఈలు, ఎంపీఓలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహం పెడతానికి డబ్బులు ఉంటాయి కానీ విద్యార్థుల ఫీజుల బకాయిలకు డబ్బులు ఉండవా ??

## గత ఐదు సంవత్సరాలుగా రావలసిన ఏడువేల కోట్ల ఫీజుల రీయంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలి

## సచివాలయంలో సిఎస్ ను కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్

**ప్రభాత సూర్య మాడుగుల పల్లి మండలం (పిబ్రవరి 27)ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో ఫీజుల రీయంబర్స్మెంట్ స్కాలర్ షిప్ లు రాక 22 లక్షల మంది పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, పీజుల రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయని ప్రభుత్వం, ఐదు వేల కోట్లతో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం తగదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు.సచివాలయంలో బిసి ప్రతినిధుల బృందం లింగంగౌడ్ అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే రామకృష్ణారావు తో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని సిఎస్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్,



కనకాల శ్యాంకుర్మ,గౌడుగు మహేష్ యాదవ్,ఈడిగ శ్రీనివాస్ గౌడ్,బొల్లెపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు



# అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ లపంగి నర్సింహా

**మర్రిగూడ ఫిబ్రవరి 27 ప్రభాత సూర్య:** మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శుక్రవారం ఘనంగా శంకుస్థాపన చేశారు.గ్రామంలోని చిన్నారులకు,గర్భిణులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు.ఉపాధి హామీ పథకం (నిధుల నుంచి సుమారు 12 లక్షల రూపాయల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు.సొంత భవనం అందుబాటులోకి రావడం ద్వారా అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ మరింత సులభతరం కావడమే కాకుండా, చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లపంగి నర్సింహా,మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్,ఉప సర్పంచ్ పొగాకు పెద్ద సైదులు,ఐసీడీఎస్ సూపర్వైజర్ యశోద, అంగన్వాడి టీచర్ రంగినేని శారద,పంచాయతీ కార్యదర్శి నజీర,వెన్నమనేని సుధాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కారింగు నర్సింహా,మాజీ ఎంపీపీ పాముల యాదయ్య,మాజీ సర్పంచ్ నక్క వెంకటయ్య,వార్డు మెంబర్లు లపంగి మహేందర్,ఎరుకల నిరంజన్,కొత్త లింగస్వామి,వల్లపు హైమా భాస్కర్,భీమనగోని మల్లమ్మ యాదయ్య,పంతులు ఉప్పు శివకోటి,బండి హనుమంతు,రావుల రాములు,సిరుపంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 27:** సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ సహకారంతో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) మరియు మేరా యువ భారత్, సంగారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ మరియు జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి సంయుక్త ప్రకటనలో తెలిపారు.యువతను దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం, సామాజిక సమస్యలపై యువతరంలో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా "భారత ప్రజాస్వామ్యంపై ఎమర్జెన్సీ ప్రభావం"అనే అంశంపై యువత తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ, మానవ హక్కుల ప్రాముఖ్యతను వారు విశదీకరించారు.సంగారెడ్డి జిల్లాలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం తొలిసారిగా నిర్వహించడం గర్వకారణమని తెలిపారు.జిల్లా స్థాయి వికసిత్



భారత్ యూత్ పార్లమెంట్‌లో విజేతలైన ఐదుగురు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని, అక్కడ విజయం సాధించిన వారు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో పాల్గొనే అవకాశం పొందుతారని వివరించారు.జిల్లా వ్యాప్తంగా18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతలో 400 మందికి పైగా నమోదు చేసుకోగా, అందులోంచి ఎంపికైన 62 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి జడ్జీలుగా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ అఖిలేష్ రెడ్డి, లా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ శ్రీలత, యువజన అధికారి శశాంక్, కళాశాల ప్రొఫెసర్ పి. సుజాతవ్యవహరించారు.కార్యక్రమంలో మై భారత్ సంగారెడ్డి అధికారి కిరణ్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయకుమార్, డాక్టర్ వాణి, డాక్టర్ జోష్నా, డాక్టర్ వల్లి సౌభాగ్యం, ఉమామహేశ్వరి, కళాశాల అధ్యాపక బృందం, అడ్మినిస్ట్రేటివ్ అధికారి కామరాజ్, జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులు మరియు యువత పాల్గొన్నారు.




# మార్చి 4న ఆహాలోకి ఓంశాంతి శాంతి శాంతిః

తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' ఓటీటీలోకి రాబోతుంది. ఇటీవలే ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం డిజిటల్ వేదికగా రాబోతున్నట్లు తాజాగా ప్రకటించింది. మలయాళంలో సంచలన విజయం సాధించిన 'జయ జయ జయ జయ హే' చిత్రానికి అధికారిక రీమేక్‌గా తెరకెక్కిన ఈ సినిమా, మార్చి 4 నుంచి ప్రముఖ తెలుగు ఓటీటీ ఎ÷-లాట్‌ఫారమ్ 'ఆహా'లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. అయితే ఆహా గోల్డ్ సబ్‌స్క్రైబర్లకి మాత్రం ఒకరోజు ముందుగానే అందుబాటులోకి రాబోతున్నట్లు తెలిపింది. ఏఆర్ సజీవ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో భర్త వేధింపులను ఎదిరించి తన ఆశయాల కోసం పోరాడే ఇల్లాలు ప్రశాంతి పాత్రలో ఈషా రెబ్బా, ఆమె భర్త ఓంకార్ నాయుడుగా తరుణ్ భాస్కర్ నటించారు. జనవరి 30న థియేటర్లలో విడుదలైన ఈ మూవీలో బ్రహ్మాజీ, రోహిణి, శివన్నారాయణ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు.




# టాలీవుడ్‌లోకి హాలీవుడ్ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ

## అన్నపూర్ణలో ప్రారంభించిన దర్శకధీరుడు జక్కన్న

తెలుగు సినీ ఇండస్ట్రీలో సాంకేతికత కొత్త పుంతలు తొక్కడానికి సిద్ధమైంది. ఇప్పటికే పాన్‌ఇండియా సినిమాలతో దూసుకెళ్తున్న తెలుగు సినీ పరిశ్రమలో టెక్నాలజీపరంగా సరికొత్త అడుగుపడింది. 'అవతార్' సహా ఎన్నో హాలీవుడ్ సినిమాలను మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ సాయంతో తీస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకూ తెలుగు మేకర్స్ ఈ సాంకేతికత కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సి వచ్చేది. ఇప్పుడు హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఈ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఎంఅండ్‌ఎం క్యాప్ ల్యాబ్‌ను బుధవారం ఆవిష్కరించారు. మహేశ్‌బాబు కథానాయకుడిగా రూపొందిస్తున్న 'వారణాసి'లోని కీలక సన్నివేశాలను అక్కడ తీసినట్లు తెలిపారు. అన్నపూర్ణా స్టూడియోస్, శోభు యార్లగడ్డ మిహిరా విజువల్ ల్యాబ్స్, హాలీవుడ్ కంపెనీ యానిమాట్రిక్ ఫిల్మ్ డిజైన్ సంయుక్తంగా ఈ సాంకేతికతను అందుబాటులోకి తెచ్చాయి. గతంలో అన్నపూర్ణ స్టూడియోస్‌లోనే ఏర్పాటు చేసిన 'డాల్బీ సినిమా ప్రాసెస్' సౌకర్యాన్ని రాజమౌళి ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ స్టూడియో కూడా ఆయన చేతుల మీదుగానే ప్రారంభమైంది. ఈ సందర్భంగా జక్కన్న మాట్లాడుతూ.. అంతర్జాతీయ సినీ నిర్మాణ సంస్థలకు భారత్ నుంచే అత్యుత్తమ సాంకేతిక నిపుణులు వెళ్తున్నారు. అయితే, ఆ అధునాతన సౌకర్యాలు మాత్రం మనకు ఉండటం లేదు. 'బాహుబలి', 'ఈగ' వంటి సినిమాలు తీస్తున్నప్పుడు మనకు గనుక మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ సౌకర్య ఉంటే ఇంకా ఉత్తమంగా ఎలా చేయొచ్చా? అనుకునేవాడిని. ఇప్పుడు ఇది మనకు అందుబాటులోకి వచ్చింది. ఇండియన్ ఫిల్మ్‌మేకర్స్ ఆలోచనాధోరణి అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లవచ్చు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ స్టూడియోలను నేను సందర్శించా. ఏ అండ్ ఎం అద్భుతంగా టెక్నాలజీని అందిస్తోంది. ఇప్పటికే 'వారణాసి' కోసం ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని కీలక సన్నివేశాలను తీశా. అవి అద్భుతంగా వచ్చాయని రాజమౌళి అన్నారు.

# తమిళ మూవీలో వైష్ణవి చైతన్య

తెలుగులో ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన బేబి సినిమాతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది వైష్ణవి చైతన్య . ఈ భామ ప్రస్తుతం ఆనంద్ దేవరకొండతో మరో సినిమా చేస్తూ బిజీగా ఉంది. కాగా ఈ బ్యూటీ ఇక తమిళంలో కూడా తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అయిందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. వైష్ణవి చైతన్య, పాపులర్ కోలీవుడ్ కంపోజర్ కమ్ యాక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ హీరోగా తెరకెక్కబోతున్న సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తాజా కథనాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ భామ ఇప్పటికే తమిళంలో అజిత్ కుమార్ నటించిన వలిమైలో కామియో రోల్‌లో మెరిసింది. ఇదే నిజమైతే వైష్ణవి చైతన్యకు తమిళంలో హీరోయిన్‌గా తొలి సినిమా ఇదే కానుంది. మొత్తానికి వైష్ణవి చైతన్య బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లతో సౌతిండియన్ ఫిలిం ఇండస్ట్రీలో తనకంటూ స్పెషల్ ఐడెంటిటీ తెచ్చుకోవాలనే ప్రయత్నంలో బిజీగా ఉన్నట్టు తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది. రానున్న రోజుల్లో వైష్ణవి చైతన్య నుంచి ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి.






# దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి

నటీనటులు ఇండస్ట్రీలో వరుస అవకాశాలు ఉన్నప్పుడే వేరే ఆదాయ మార్గాలు చూసుకోవాలని నటి తమన్నా అన్నారు. లేదంటే తర్వాత చాలా ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. 15 ఏళ్ల వయసులో పరిశ్రమలోకి వచ్చిన తమన్నా 21 సంవత్సరాల నుంచి అగ్ర హీరోల సరసన నటిస్తూ మెప్పిస్తున్నారు. కొత్తగా నగల వ్యాపారాన్ని కూడా ప్రారంభించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ తన తండ్రి నుంచి ఆర్థిక ప్రణాళికలు నేర్చుకున్నట్లు తెలిపారు. నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నే చూసుకున్నారు. నాకు ఎంతో మద్దతు ఇస్తూ.. మార్గనిర్దేశర చేశారు. ఇప్పుడు నేను జాగ్రత్తలు తీసుకుంటూ రియల్ ఎస్టేట్, నగల వ్యాపారాలతో పాటు ఎన్నో రంగాల్లో పెట్టుబడులు పెట్టాను. అవే నాకు భవిష్యత్తులో ఉపయోగపడతాయి. నేను ఇలా ఆలోచించడానికి నా తండ్రే కారణం. ఆయనే వల్లే ఈ క్రమశిక్షణ నేర్చుకున్నాను. అందరికీ ఈ విషయంలో దూరదృష్టి అవసరం. ముఖ్యంగా ఇండస్ట్రీలో ఉన్నవారు అవకాశాలు ఉన్నప్పుడే సరైన మార్గాల్లో డబ్బు ఆదా చేసుకోవాలి.

# కొత్త తిరుపతిని చూస్తారు: దర్శకుడు అజయ్ భూపతి

'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' వంటి వైవిధ్యభరితమైన చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అజయ్ భూపతి, ఇప్పుడు తన తదుపరి చిత్రం 'శ్రీనివాస మంగాపురం' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే ఈ సినిమా గురించి ఆసక్తికరమైన అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు అజయ్. ఈ సినిమా ద్వారా ప్రపంచానికి తెలిసిన ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతిలోని మరో కోణాన్ని, ఇప్పటివరకు ఎవరూ చూడని సరికొత్త పార్శ్వాన్ని ప్రేక్షకులకు పరిచయం చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. మీరు ఇప్పటివరకు చూడని తిరుపతిని చూపిస్తాను.. సిద్ధంగా ఉండండి' అంటూ ఆయన చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం ద్వారా సూపర్ స్టార్ కృష్ణ మనవడు జయకృష్ణ ఘట్టమనేని టాలీవుడ్‌కు హీరోగా పరిచయం అవుతుండటం విశేషం. ఆయన సరసన ప్రముఖ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్టును వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ మరియు సి.కె. పిక్చర్స్ వంటి దిగ్గజ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం తిరుపతి నేపథ్యంలో అజయ్ భూపతి శైలిలో ఎంత 'రా' అండ్ 'రస్టిక్'గా ఉండబోతుందో అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.